చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 199

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

ఆదివారం | 21 డిసెంబర్ | 2025 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



# ఎనీ టైమ్ సాయానికి రెడీ

# నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి

పావలా సాయం చేస్తే బారాణా ప్రచారం చేసుకునే వాళ్లు చాలా మందే ఉంటారు.ఏ సాయం చేయకుండా రెండు బారాణాల ప్రచారంతో అదరగొట్టే నేతలూ ఉంటారు .కానీ చేతికి ఎముక లేకుండా ఎవరికి ఏ కష్టం వచ్చినా సాయం చేసినా ఏ నాడూ తాను చేసిన సాయాల గురించి ఎవరికీ చెప్పుకోని వారు ఉంటారా? ఎవరికో ఒకరికి చెప్పడం పక్కన పెట్టండి. అసలు తాను చేసిన

**జనానికి ఇచ్చిన మాట మర్చిపోరు.. చేసిన మేలు గుర్తుంచుకోరు**

సాయాన్ని తానే గుర్తు పెట్టుకోకుండా ముందుకు సాగే నాయకులు ఈ కాలంలో ఎక్కడైనా కనిపిస్తారా? చాలా పెద్ద టాస్కే కానీ.. అటువంటి నాయకులు ఒకరున్నారు. ఆయనే నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి.





భ్రమరాంబికా దేవి ఆశీస్సులతో మల్లి కార్జున స్వామి కటాక్షంతో దిన దిన ప్రవర్ధమానం చెందుతోన్న బౌరంపేట లో ఎంతో సింపుల్ గా చిరునవ్వుకు నిలువెత్తు సంతకంలా ఉండే నాయకుడే నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి. ప్రజాసమస్యలపై పోరాటాలు చేయాల్సి వస్తే ఏ సమయంలోనైనా ఢీ అంటారు.ఏదో ఒక సమస్యతో తన సాయం కోరి వచ్చేవారికి ఎనీ టైమ్ సాయానికి రెడీ అంటారు. కుడి చేత్తో సాయం చేస్తే అది ఎడం చేతికి తెలియకూడదంటారు.

నర్సారెడ్డి అయితే సాయం చేసిన చేతికి కూడా ఆ సాయం గురించి గుర్తుండకూడదంటారు. ఎందుకంటే సాయం అనేది తన బాధ్యత అనుకుంటారాయన. అందుకే అంత సింపుల్ గా ఉండగలుగుతారు. ఎంత ఎదిగినా కొందరు అణగి మణిగే ఉంటారు. వారి కాళ్లు నేలమీదే ఉంటాయి. నక్షత్రాల స్థాయికి ఆకాశమంత ఎత్తు వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నా సరే నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి తన గురించి ఎప్పుడూ ఎక్కువగా ఆలోచించనే ఆలోచించరు. అది ఆరోగ్యానికి అంత మంచిది కాదని నవ్వేస్తారాయన.





# ప్రజాసేవ చేయాలంటే మంత్రులే కానక్కర్లేదు

## అభివృద్ధి ఫలాలు కాయించాలంటే అధికారంలోనే ఉండక్కర్లేదు





కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి పేరు తెలియని వారే ఉండరు. స్థానిక ఎమ్మెల్యే కే.పి.వివేకానంద గౌడ..ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుల ఆశీస్సులతో కౌన్సిలర్ అయిన నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి ఆ ఇద్దరినీ ఎప్పటికీ మర్చిపోలేనంటారు. వారు అందించిన ప్రోత్సాహంతోనే తాను ప్రజాజీవితంలో తనదంటూ ఒక ముద్ర వేసుకోగలుగుతున్నానని అది ఆ ఇద్దరు నేతల చలవేనని చాలా వినయంగా చెబుతారు. ఒక వార్డుకు కౌన్సిలర్ అయితే ఆ వార్డుకే పరిమితం కానవసరం లేదంటారు నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి. కౌన్సిలర్ కాగానే తన వార్డులో తాగు నీటి సరఫరాపైనా డ్రైనేజీ వ్యవస్థపైనా ముందుగా దృష్టి సారించారు. ఆవెంటనే రోడ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. వివిధ బడుగు బలహీన వర్గాలకు అవసరమైన కమ్యూనిటీ హాళ్లు..ఇతరత్రా సదుపాయాలను ప్రభుత్వ పరంగా సాధించి అందించడమే కాదు...తన సొంత నిధుల నుంచి చేతికి ఎముక లేకుండా ఉదారంగా సాయం అందిస్తారు. అందుకే జనంలో ఆయన పేరు నిలిచిపోయింది. ప్రజాసమస్యలకు సంబంధించి ఏ అవసరం వచ్చినా 24 గంటలూ అందుబాటులో ఉండే ఎమ్మెల్యే వివేక్..ఏ అర్ధరాత్రి తలుపు తట్టినా స్పందించి సహకారం అందించే ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుల ద్వారా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టగలిగానని అంటారు నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి. అవసరమైతే ప్రభుత్వాధికారులను కలిసి వారిపై ఒత్తిడి తెచ్చి ప్రజలకు కావల్సినవి సాధించుకోవడంలో శ్రీనివాసరెడ్డి రూటే వేరు.

























## కేసీయార్ పిలుపు మేరకు ఎన్నో ఉద్యమాల్లో కదిలారు

# తెలంగాణ ఉద్యమంలో ఉక్కుపిడుగులా ఉరికారు



మన గడ్డను మనమే ఏలుకోవాలి. మన రాష్ట్రాన్ని మనమే పాలించుకోవాలి అన్న నాలుగు కోట్ల తెలంగాణా ప్రజల ఆకాంక్ష లోంచి పుట్టిన తెలంగాణ ఉద్యమంలో కేసీయార్ పిలుపు మేరకు అడుగులు వేయడం తన జీవితంలోనే గొప్ప అనుభవాలని అంటారు శ్రీనివాస రెడ్డి. తెలంగాణా కోసం పదవులను తృణ ప్రాయంగా వదులుకున్నారు కేసీయార్. ఆయనతో పాటే తెలంగాణ ఎమ్మెల్యేలు,..మంత్రులు పదవులకు పదే పదే రాజీనామాలు చేశారు. ఆ వెంటనే ఉప ఎన్నికలు వచ్చేవి.

ఆ ఉప



ఎన్నికల్లో గులాబీ పార్టీకి తిరుగే లేదని తెలంగాణ ప్రజలు చాటి చెప్పారు. ఉద్యమంలో రక రకాలం ఆందోళన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు శ్రీనివాస రెడ్డి సకల జనుల సమ్మె



నుంచి వంటా వార్పు వరకు మిలియన్ మార్చ్ నుంచి ధూం ధాం వరకు ఉద్యమ నేత ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ అణువణు వూ స్పందించి అగ్నికణం రగిలింది. ఆ తరుణంలో తాను కూడా ఒక ఉద్యమ కలశం అయినందుకు జీవితాంతం గర్వం గానే ఉంటుందంటారు శ్రీనివాస రెడ్డి. ఉద్యమంలో క్రియాశీలంగా ఉంటూ ఉప ఎన్నికల్లో పార్టీ విజయానికి అహోరాత్రులూ శ్రమిస్తూ పోరాటాలతో మమేకం అయ్యారు శ్రీనివాసరెడ్డి. తెలంగాణ రాష్ట్రం అవతరించిన రోజునే తన జీవితంలో అతి పెద్ద పండుగ అంటారాయన.












# కరోనా మహమ్మారి జడలు విప్పిన వేళ

## ఆపన్నహస్తంతో పేదలను ఆదుకున్న వేళ



కరోనా సంక్షోభం ఎలా కాల్చుకు తిందో తెలుసు. ఆ సమయంలో ఎవరికీ చేతులు ఆడలేదు. కాళ్లాడలేదు. ఇంట్లోంచి బయటకు రాలేరు. చేద్దామంటే ఎక్కడా పని దొరికేది కాదు. కూలీ నాలీ చేయనిదే దినసరి కూలీ రానిదే బువ్వ దొరకని దుస్థితి. అటువంటి విషమ పరిస్థితుల్లో నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి చలించిపోయారు. పేదల దుర్భర బతుకులు ఊహించుకోడానికి ఒళ్లు జలదరించేదంటారు. ఆ సమయంలో తన డివిజన్ లోనే కాదు చుట్టు పక్కల బస్తీ ల్లోనూ పేదలకు అవసరమైన నిత్యావసర సరుకులు ఇంటిం టికీ అందించా రు. ఎవరైనా నిత్యావసరాలకోసం వచ్చి తన పేరు చెబితే ఇచ్చేసి బిల్లు తనకు పంపమని కిరాణా వ్యాపారులు, కూరగాయల వ్యాపారులకు చెప్పారు. నేరు గా తనను అడ గడానికి మొహ మాట పడేవా రికోసం తన అనుచరుల చేత ఆహార పదార్థాలు పంపిణీ చేయించారు. కరోనా సోకిన వారికి ఆసుపత్రుల్లో బెడ్స్ దొరికేవి కావు. తనకున్న పలుకుబడిని అధికా రాన్ని.. మంచితనాన్ని ఉపయోగించి పేదలను ఆసుపత్రుల్లో చేర్పించడమే కాకుండా వైద్యం చేయించారు. రెమిడెసివర్ ఇంజక్షన్ల కోసం జనం తంటాలు పడుతోన్న సమయంలో ఫార్మా కంపెనీల నుండి వాటిని తెప్పించి ప్రజలకు అందించారు. ఇలా ఒక్కటి కాదు. కరోనా వెళ్లి పోయేవరకు ప్రజలకు మీకు నేను ఉన్నా అన్న భరోసా ఇచ్చారు. వారి వెన్నంటే ఉన్నారు.









అడుగడుగునా సాయం అందించారు. మానవత్వం ఉన్న ప్రతీ మనిషి చేయాల్సిందే తాను చేశాను తప్ప అందులో గొప్పతనం ఏమీ లేదని అంటారు శ్రీనివాసరెడ్డి







### చదివించు..ఇళ్లల్లో దీపాలు వెలిగించు..

# దేశాన్ని మెరిపించు

వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారు శ్రీనివాస రెడ్డి. చిన్న గ్రామం అయినా..పెద్ద నగరం అయినా చివరకు దేశం అయినా ప్రగతి పథంలో పరుగులు తీయాలంటే యువత బాగా చదవాలన్నది ఆయన ఫిలాసఫీ. అయితే కేవలం ఆర్థికంగా స్థోమత లేకపోవ డం వల్లనే నిరుపేదల పిల్లలు బళ్లకు వెళ్లలేకపోతు న్నారని.. చదువుకోవాలన్న తపన ఉన్నా చదువుకో లేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. ఆ పరిస్థితి ఏ



పేద పిల్లలకూ ఉండకూడదంటారు. తన డివిజన్ లోనే కాదు తనకు తెలిసిన వారు ఎవరైనా సరే ఫలానా విద్యా ర్థులు బాగా చదువుతున్నారు..కానీ పై చదువులకు స్థోమత లేక ముందుకు పోలేకపోతు న్నారని చెబితే చాలు వెంటనే ఆ చదువు ఆగకుండా ఆర్థిక సాయం అందిస్తూ వచ్చారు. పదో తరగతిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు తన సొంత నిధులో నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తూ ఉంటారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ పై ఆసక్తి ఉన్న వారికి కంప్యూటర్ ట్రెయినింగ్ ఉచితం గా ఇప్పిస్తున్నారు. తమ ప్రాంతంలో పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని తెలియగానే గ్లాండ్ ఫార్మా యాజమాన్యంతో మాట్లాడి కొత్తగా ముగ్గురు ఉపాధ్యాయులను నియ మించి వారి జీతాలు ఆ కంపెనీ భరించేలా ఏర్పాట్లు చేశారు. పిల్లలంటే చదవాలి. దానికి తగ్గట్లే ఆడాలి అంటారాయన. అందుకోసం ఆటలపై ఆసక్తి ఉన్న పిల్లలకు వారికి నచ్చిన క్రీడాంశాలకు సంబం ధించిన కిట్స్ ను ఉచితంగా అందిస్తున్నా రు. పిల్లలను ఇంత ప్రేమగా చూసుకుం టూనే ఆ పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దే ఉపాధ్యా యులను గురుపూ జోత్సవం సందర్భం గా సత్కరిస్తూ ఉంటారు శ్రీనివాసరెడ్డి. ఇలా ఎంతమం దికి సాయం చేసి ఉంటారు ? అని మీడియా వాళ్లు అడిగితే.. ఏమో వాటిని నేను గుర్తుంచుకోను. వెంటనే మర్చిపోతాను. అనేస్తారు శ్రీనివాసరెడ్డి. ఇంత సింపుల్ నాయకులు ఎక్కడ దొరుకుతారు? అని స్థానిక ప్రజలు ఆయన గురించి అభిమానంగా అంటారు.





### బిడ్డ పెళ్లి చేసినా..ఇల్లు కట్టుకున్నా.. అన్న సాయం ఉండాల్సిందే.. అలాగే







దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు నల్ల నీటి కనెక్షన్ లేక బోర్లు లేక నీటి ఎద్దడితో బాధ పడుతూ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి తెలియ జేసారు. దాదాపు 300 నుండి 400 కుటుంబాలు నీళ్లు లేక ఇబ్బంది పడుతుంటే తాను స్వంతగా 1 లక్ష ఖర్చుతో బోరు వేయించడం తో ఫుల్ వాటర్ రావడంతో మున్సిపాలిటి వారు కూడా బోర్లు వేయించి మంచినీటి సమస్య పరిష్కారం చేశారు.పేద కుటుంబాలు బతుకు బండి నడపడమే గగనం. ఇక తమ పిల్లలకు ఏ పెళ్లో చేయాలంటే ఊహించని భారం . అయితే ఇటువంటి వారిని ఆదుకునే నేతల అక్కడక్కడా వేళ్లమీద లెక్కపెట్టగలిగేవారు కొద్ది మంది ఉన్నారు. అటువంటి వారిలో శ్రీనివాసరెడ్డి ముందే ఉంటారు. అన్నా ఇంట్లో బిడ్డకు పెళ్లి చేస్తున్నానన్నా అంటే చాలు. ఎంత ఖర్చవుతుంది అని అడిగి తనకు తోచిన సాయం చేసి పంపిస్తారు. ఆ పెళ్లికి స్వయంగా వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి వస్తారు. తన సొంత బిడ్డ పెళ్లి అన్నట్లే భావిస్తారు. అలానే ఇల్లు కట్టుకుంటున్నామని ఎవరైన చెబితే చాలు వారికి ఆర్థికంగానూ..ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ రూపంలోనూ సాయం అందిస్తారు. ఇవన్నీ కూడా ఆయనకు నిత్య జీవితంలో దినచర్యగా మారిపోయాయి. అందుకే అందరూ మా శ్రీనివాస రెడ్డి అని ఆప్యాయంగా మనసులో పెట్టుకుంటారు. గుండెల్లో దాచుకుని ప్రేమిస్తారు.









## సాయం అన్నది నిరంతర కార్యక్రమం

# దానికి బ్రేకులు ఉండవు

### అభివృద్ధి అన్నది నిరంతర ప్రస్థానం దానికి ఫుల్ స్టాపులు ఉండవు





గ్రేటర్ హైదరబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు విలీనం చేస్తోన్న సంగతి తెలిసిందే. అది పూర్తయితే మహా కార్పొరేషన్ ఎన్నికలు వస్తాయి.ఆ ఎన్నికల్లో బౌరం పేట నుండి పోటీ చేయాల్సిందిగా పార్టీ నాయకత్వం ఆదేశిస్తే దాన్ని శిరోధార్యంగా భావిస్తానంటారు శ్రీనివాసరెడ్డి. మరి ప్రజలకు ఏం చెప్పి ఓట్లు అడుగుతారు? అని ప్రశ్నిస్తే.. ఓట్లు అడగడం కోసం నేను ఎన్నడూ ఏ పనీ





చేయలేదు. నేను చేసిన పనులు నచ్చితే..నేను మంచి నాయకుణ్నని ప్రజలు భావిస్తే..నా వల్ల అభివృద్ధి జరుగుతుందని వారు నమ్మితే నా గెలుపును ఎవరూ ఆపలేరు. నేను చేసే అభివృద్ధి నేను చేసుకుపోతాను. దాని ఫలితాన్ని మాత్రం నేను ఆశించను. అది ప్రజలకు సంబంధించింది. ఎవరిని ఆశీర్వదించాలి అనేది విజ్ఞులైన ప్రజలకు ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదు. ఒక వేళ వచ్చేఎన్నికల్లో నేను గెలిచి ప్రజాసేవ చేసుకునే అవకాశం వస్తే ప్రతీ కాలనీలోనూ మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తాను. ఆ తర్వాత ప్రజల అవసరాలేంటో ప్రాంతాల వారీగా తెలుసుకుని వాటి ప్రాధాన్యతల క్రమంలో పరిష్కరిస్తూ పోతాను అన్నారు శ్రీనివాసరెడ్డి.ఎప్పుడూ జనం గురించి ఆలోచించే నేత గురించి జనం కూడా ఆలోచిస్తూనే ఉంటారు. సమయం వచ్చినపుడు తమ ఓటుతో రుణం తీర్చుకుంటారు అని రాజకీయ పండితులు అంటారు.














అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405